Registered No. HSE-49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 16] AMARAVATI, THURSDAY, 7th FEBRUARY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th February, 2019.

## L. A. BILL No. 16 of 2019.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES ACT, 1964.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Co-operative Societies (Amendment) Act, 2019. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Co-operative Societies Act, 1964, in section 34,sub-section (2),shall be omitted. Amendment of section 34. Act No.7 of 1964.

# STATEMENT OF OBJECTS AND REASONS

The provisions of Sections 76 and 77 of the Andhra Pradesh Co- operative Societies Act, 1964 provides two different Forums of Appeal and Revision respectively. One is the Appeal before the Tribunal under Section 76 of the said Act and the other is the Revision before the Registrar or Government under Section 77 of the said Act.

As per the provision of Section 76 (1) of the Andhra Pradesh Co- operative Societies Act, 1964, any person or society aggrieved by any decision passed or order made under Section 6, Section 9A, Section 9B, Section 9C, Section 12A, Section 13, Section 16, Section 17, Section 19, Section 21, Section 21 A, Section 21AA, Section 23, sub-sec (3) of Section 32, Section 34, Section 34A, Section 60, Section 62, Section 64, Section 66, Section 70, Section 71, Section 73 and Section 117 may appeal to the Cooperative Tribunal.

The decision or orders which are not covered under the appellate jurisdiction of the Co-operative Tribunal are subject to revision before the Registrar or the Government under Section 77 of the Act. Therefore, there is clear division of the orders which are appealable or revisionable before both the Authorities.

As per the provisions of Section 34(1) of the Andhra Pradesh Co- operative Societies Act, 1964, if in the opinion of the Registrar, the Committee is not functioning properly or wilfully disobeys or fails to comply wilfully with any lawful order or direction issued by the Registrar under this Act or the rules, he may, after giving the committee an opportunity of making its representation, by order supersede the committee from a specified date.

Sub-section (2) of Section 34 provides that the orders issued under Section 34(1) of the Andhra Pradesh Co-Operative Societies Act, 1964 shall take effect from the date specified there in unless it is stayed by the Government. Where such order is reserved by the Government, the Special Officer or the Managing Committee shall forthwith hand over the management of the society to the Committee.

The orders issued under Section 34 (1) of the Act are susceptible for appeal before both the Appellate Authorities i.e. the Government and the A.P Cooperative Tribunal. Sub-section (2) of Section 34 is contradictory to the provisions of Section 76 (1) of the said Act.

In order to avoid the appellate authorities from exercising the powers simultaneously on the same statutory order and to avoid further legal complications, it is necessary to amend the Andhra Pradesh Co- operative Societies Act, 1964 suitably.

Accordingly, the Government have decided to omit sub-section (2) of Section 34 of the Andhra Pradesh Co-Operative Societies Act, 1964 to avoid contradiction between the provisions of Section 34(2) and Section 76(1) of the said Act.

This Bill seeks to give effect to the above decision.

**C. ADINARAYANA REDDY,**
MINISTER FOR MARKETING,
WARE HOUSING, ANIMAL HUSBANDRY,
DAIRY DEVELOPMENT, FISHERIES AND
COOPERATIVES.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**C. ADINARAYANA REDDY,**
MINISTER FOR MARKETING,
WARE HOUSING, ANIMAL HUSBANDRY,
DAIRY DEVELOPMENT, FISHERIES AND
COOPERATIVES.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**C. ADINARAYANA REDDY,**
MINISTER FOR MARKETING,
WARE HOUSING, ANIMAL HUSBANDRY,
DAIRY DEVELOPMENT, FISHERIES AND
COOPERATIVES.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2019, ఫిబ్రవరి 7వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 16వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 34వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)ను వదిలివేయవలెను. 34వ పరిచ్ఛేదమునకు సవరణ. 1964లోని 7వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క పరిచ్ఛేదములు 76 మరియు 77లు, అపీలు మరియు పునరీక్షణ అనే రెండు విధములైన న్యాయ స్థలములను నిబంధించుచున్నవి. అందులో ఒకటి సదరు చట్టము యొక్క 76వ పరిచ్ఛేదము క్రింద ట్రిబ్యునలు సమక్షమున అపీలుచేయు స్థలము మరియు మరొకటి సదరు చట్టము యొక్క 77వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రారు లేదా ప్రభుత్వము సమక్షమున పునరీక్షణ.

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 76(1) పరిచ్ఛేదపు నిబంధనను అనుసరించి, 6వ పరిచ్ఛేదము, 9ఏ పరిచ్ఛేదము, 9బీ పరిచ్ఛేదము, 9సీ పరిచ్ఛేదము, 12ఏ పరిచ్ఛేదము, 13వ పరిచ్ఛేదము, 16వ పరిచ్ఛేదము, 17వ పరిచ్ఛేదము, 19వ పరిచ్ఛేదము, 21వ పరిచ్ఛేదము, 21ఏ పరిచ్ఛేదము, 21ఏఏ పరిచ్ఛేదము, 23వ పరిచ్ఛేదము, 32వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3), 34వ పరిచ్ఛేదము, 34ఏ పరిచ్ఛేదము, 60వ పరిచ్ఛేదము, 62వ పరిచ్ఛేదము, 64వ పరిచ్ఛేదము, 66వ పరిచ్ఛేదము, 70వ పరిచ్ఛేదము, 71వ పరిచ్ఛేదము, 73వ పరిచ్ఛేదము మరియు 117వ పరిచ్ఛేదముల క్రింద జారీ చేయబడిన నిర్ణయము లేదా చేయబడిన ఉత్తరువు ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి లేదా సంఘము, సహకార ట్రిబ్యునలుకు అపీలు చేసుకొనవచ్చును.

సహకార ట్రిబ్యునలు యొక్క అపిలేటు అధికారపరిధి క్రిందకురాని నిర్ణయము లేదా ఉత్తరువు, సదరు చట్టము యొక్క 77వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రారు లేదా ప్రభుత్వ సమక్షమున పునరీక్షణకు లోబడి ఉండును. అందుచేత రెండు ప్రాధికార సంస్థల సమక్షమున అపీలు చేసుకొనదగు లేదా పునరీక్షణ కొరకైన ఉత్తరువుల విభజన స్పష్టంగా కనిపిస్తున్నది.

ఆంధ్రప్రదేశ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 34(1) పరిచ్ఛేదపు నిబంధనలను అనుసరించి, రిజిస్ట్రారు యొక్క అభిప్రాయములో కమిటీ సక్రమముగా తన కృత్యములను నిర్వర్తించుటలేదని లేదా ఈ చట్టము లేదా నియమముల క్రింద రిజిస్ట్రారు జారీచేసిన ఏదేని శాసనపూర్వక ఉత్తరువును లేదా ఆదేశమును ఉద్దేశపూర్వకముగా ఉల్లంఘిస్తున్నదని లేదా పాటించుటలో ఉద్దేశపూర్వకముగా వైఫల్యము చెందుచున్నదని తెలియవచ్చినపుడు, కమిటీకి విన్నవించుకొనుటకు తగిన అవకాశము ఇచ్చిన మీదట, నిర్దిష్ట తేదీ నుండి ఉత్తరువు ద్వారా కమిటీని స్వాధీనము చేసుకొనవచ్చును.

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 34(1) పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన ఉత్తరువులు ప్రభుత్వముచే నిలుపుదల చేయబడిననే తప్ప, అవి అందు నిర్దిష్టపరచబడిన తేదీ నుండి అమలు కలిగిఉండునని సదరు చట్టపు 34వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) నిబంధిస్తున్నది. ప్రభుత్వముచే అట్టి ఉత్తరువు రిజర్వుచేయబడినపుడు, ప్రత్యేక అధికారి లేదా మేనేజింగు కమిటీ సదరు సంఘపు నిర్వహణను వెంటనే కమిటీకి అప్పగించవలెను.

చట్టపు 34(1) పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన ఉత్తరువులు, అపిలేటు ప్రాధికారులు అనగా ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ సహకార ట్రిబ్యునలు సమక్షమున అపీలు చేసుకొనుటకు వీలు కలిగిస్తున్నవి. 34వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) సదరు చట్టపు 76(1) పరిచ్ఛేదపు నిబంధనలకు విరుద్ధముగా ఉన్నాయి.

ఒకే శాసనపూర్వక ఉత్తరువుపై అపిలేటు ప్రాధికారులు ఏక కాలములో అధికారములను వినియోగించుటను నివారించేందుకు మరియు తదుపరి శాసనిక సంక్లిష్టతలు ఉండకుండా ఉండేందుకును ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964ను తగు విధముగా సవరించుట అవసరమైనది.

తదనుసారముగా ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 34(2) పరిచ్ఛేదము మరియు 76(1) పరిచ్ఛేదముల యొక్క నిబంధనల మధ్యగల వైరుధ్యమును నివారించేందుకుగాను సదరు చట్టపు 34(2) పరిచ్ఛేదమును వదిలివేయుటకు నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

సి. ఆదినారాయణ రెడ్డి,
మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్థక,
డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య మరియు సహకార శాఖల మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) అందులో నిర్దిష్టపరచబడిన విషయములకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి. అది రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచబడి, అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలుసాధారణమైనవి మరియు ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

**సి. ఆదినారాయణ రెడ్డి,**
మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్థక,
డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య మరియు సహకార శాఖల మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**సి. ఆదినారాయణ రెడ్డి,**
మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక,
డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య మరియు సహకార శాఖల మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh, at A.P. Legislative Assembly Press, Velagapudi, Amaravati.